# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 20 | 24.09.2025 | బుధవారం | పేజీలు : 02




# మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలి

- 100 రోజుల్లో పక్కా ప్రణాళికలతో పనులు
- రాతి కట్టడాలు, ఆకట్టుకునేలా నిర్మాణాలు
- అమ్మవార్ల అభివృద్ధికి ఎన్ని కోట్లు అయినా ఖర్చు చేస్తాం
- మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :**

మేడారం జాతరకు జాతీయ పండుగ గుర్తింపు ఇవ్వాలని కేంద్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. మేడారంలో మొక్కులు చెల్లించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సమ్మక్కసారలమ్మ గద్దెల పునఃనిర్మాణం చేపట్టడం మాకు దక్కిన గొప్ప అవకాశమన్నారు. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తామని, రామప్ప ఆలయం స్ఫూర్తిగా రాతి కట్టడాలు నిర్మిస్తామన్నారు. కుంభమేళాకు వేల కోట్లు కేటాయించిన కేంద్రానికి మేడారం జాతరపై వివక్ష ఎందుకని అని ప్రశ్నించారు.

## ఆదివాసీలు దేశానికి మూలవాసులు..

ఆదివాసీలు దేశానికి మూలవాసులని ముఖ్యమంత్రి అన్నారు. మేడారం పర్యటనలో భాగంగా ఇవాళ ఆయన సమ్మక్కసారలమ్మ ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటు



న్నానని తెలిపారు. 2023 ఫిబ్రవరి 6న మేడారం గడ్డ మీద నుంచే పాదయాత్ర మొదలుపెట్టానని పేర్కొన్నారు. సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని, శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు.

## ఈ జన్మకు దక్కిన వరం..

భక్తి డబ్బులతో కొలిచేది కాదని.. నమ్మకంతో కొలిచేదని సీఎం అన్నారు. ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి ఉండాలని అధికారులకు సూచించారు. 100 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రకృతి ఒడిలో ఉన్నట్లుగా సమ్మక్కసారలమ్మ ఆలయం ఉందని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా నిర్మాణం ఉండాలన్నారు. జంపన్నవాగులో నీటి నిల్వ ఉండేలా సాగునీటి పారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆదేశాలు జారీ చేశారు. అవసరమైనచోట చెక్ డ్యాంలు నిర్మించాలని, రాబోయే 100 రోజులు సమ్మక్క సారలమ్మ మాలధారణ చేసినట్లుగా నిష్టతో పనిచేయాలన్నారు. నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. పనులు పూర్తి చేయించుకునే బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డెడికేటెడ్ టీమ్ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

అమ్మవార్లకు ఎత్తు బంగారం సమర్పించిన సీఎం..

సీఎంతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, రావడంతో వారికీ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, వడ్లూరి లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్ స్వాగతం పలికారు. గిరిజన పూజారులు గిరిజన సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి ముఖ్యమంత్రి, మంత్రులు గద్దెల ప్రాంతానికి తీసుకు పోయారు. ముఖ్యమంత్రి అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చిరె సారా సమర్పించారు. దీంతో పాటు తన ఎత్తు బంగారం అమ్మవార్లకు సమర్పించారు.





## శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో...

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. రెండో రోజు శ్రీ గాయత్రి దేవి అలంకరణలో చండిక అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఆలయ ఈవో మోహన్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్షన్న, డివిఆర్ శర్మ, అనిల్ కుమార్, నాగరాజు, శ్యాంకుమార్ పాల్గొన్నారు.



## అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పనులలో జాప్యం, నిర్లక్ష్యం చోటు చేసుకోరాదన్నారు. ఈ.ఈ శ్రీనివాస్ రావు, డి.ఇ రామలింగ చారి, స్పెషల్ ఏ.ఈ శ్రీనివాస్, ఏ.ఈ రాహుల్, ఏ.ఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రులను జాగ్రత్తలతో జరుపుకుందాం

- **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**పాలకుర్తి వాణి, హనుమకొండ:** దేవి నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. పోలీస్ శాఖ.. మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వేడుకలు జరిగే అన్ని ప్రాంతాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అదేవిధంగా ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని దుర్గామాత విగ్రహాలను జియో ట్యాగ్ చేయాలని అధికారులకు సూచించారు.

## కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి

- **మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

**పాలకుర్తి వాణి, లింగాలఘణపురం:** కేసీఆర్ హయాంలోనే నిజమైన అభివృద్ధి, సంక్షేమం జరిగిందని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన "ఊరూరికి బీ ఆర్ ఎస్ అభివృద్ధి - ఇంటింటికీ కేసీఆర్ సంక్షేమ పథకాలు" కార్యక్రమం జోరుగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరై, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. "తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నిజమైన అభివృద్ధి, నిజమైన సంక్షేమం అందించగలిగింది ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే. సీఎం కేసీఆర్ రైతులకు రైతు బంధు అందించారు, వృద్ధులకు ఆసరా పెన్షన్ ఇచ్చారు. తెలంగాణ కోసం రాత్రింబవళ్లు కష్టపడిన నాయకత్వం బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ పార్టీకి మాత్రం ప్రజలపై నిబద్ధత లేదు. వారు అధికార కుర్చీ కోసం మాత్రమే కష్టపడ్డారు కానీ ప్రజల కోసం ఒక్క అడుగు ముందుకు వేయలేదు. ఇచ్చిన హామీలు అన్నీ అబద్ధాలు, మోసాలు, మభ్యపెట్టే నాటకాలు మాత్రమే. ముఖ్యంగా కడియం శ్రీహరి ఈ నియోజకవర్గ ప్రజలకు చేసిన మోసాలు మరువలేనివి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఈ ప్రాంతానికి ఒక్క రూపాయి విలువైన అభివృద్ధి కూడా తెచ్చిపెట్టలేదు. ఉద్యోగాలు ఇస్తామని చెబుతూ వేలాది నిరుద్యోగులను మోసం చేశారు. రైతుల యూరియా సమస్యలపై ఒక్కసారి కూడా పోరాడలేదు. కడియం శ్రీహరి రాజకీయాలు ఎప్పుడూ ప్రజల కోసం కాదు, పదవుల కోసం మాత్రమే." అని రాజయ్య మండిపడ్డారు.





## లయన్ రఘుకు ఎమ్మెల్యే పల్లా పరామర్శ




**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ పట్టణంలోని 4వ వార్డుకు చెందిన జనగామ లయన్స్ ప్రతినిధి శ్రీభాష్యం రఘు మాతృమూర్తి శ్రీభాష్యం జయశ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం పట్టణంలోని రఘుకు ఇంటికి వెళ్లి జయశ్రీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## 'జీఎస్టీ తగ్గింపుతో ప్రజల్లో సంతోషం'

**పాలకుర్తి వాణి, వరంగల్ :** పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు, ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారని, కొత్త జీఎస్టీ స్లాబ్లు ఈ రోజు నుండి అమలులోకి వచ్చిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎల్బీనగర్ ప్రాంతంలోని డీ మార్ట్, బజాజ్ ఎలక్ట్రానిక్స్ లను బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు సందర్శించి, వినియోగదారులతో మాట్లాడారు. ప్రదీప్ రావు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపులు ప్రత్యేకంగా సామాన్య ప్రజలు ఉపయోగించేటువంటి ఆహార పదార్థాలు, రోజువారి వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, బ్యూటీ ఫిజికల్ సర్వీసెస్లో, ఇంటి నిర్మాణ ఖర్చులు, ఆటోమొబైల్స్ వీటితోపాటు సామాన్య ప్రజలు రోజు ఉపయోగించేటువంటి వస్తువుల పైననే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు చేయడం చాలా సంతోషకరమని తెలియజేశారు. వీరితోపాటు జిఎస్టి అభియాన్ జిల్లా కన్వీనర్ రత్నం సతీష్ షా, కో కన్వీనర్ కుచన క్రాంతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పూలెపాక మార్టిన్ లూథర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్,మండల అధ్యక్షులు అపురూప రజనీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కొమాకుల నాగరాజు, డివిజన అధ్యక్షులు మామిడాల సతీష్, మహిళా మోర్చా నాయకురాలు బండి సుజాత పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కడియం పర్యటన



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** తెలంగాణ మాజీ ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ఈనెల 24న నియోజవర్గంలోని పలు మండలాల్లో పర్యటన చేయనున్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వెనక గల రైతు వేదిక నందు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణి చేస్తారు. ఉదయం 11:30 గంటలకు స్టేషన్ ఘనపూర్ మండలం, తాటికొండ గ్రామం నందు వనిత టీ స్టాల్ ను ప్రారంభిస్తారు. సాయంత్రం 4 గంటలకు చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ నందు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేస్తారు.

## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు సందీప్ ఎంపిక



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** చెన్నూర్ జెడ్పిఎస్ఎస్ పాఠశాల నుండి ధరవాత సందీప్ రాష్ట్ర స్థాయి షటింగ్ బాల్ క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్కూరి రమేష్ తెలిపారు. సందీప్ షట్టింగ్ బాల్ జనగామ జిల్లాలో శ్రీవాణి విద్యాలయం ఘనపూర్ నిర్వహించిన సెలెక్షన్స్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయిలో నిర్వహింస్తున్నటువంటి మహబాద్ జిల్లాలో ని నెల్లికుదురు మండలం ఎంపిక అయ్యారని షట్టింగ్ బాల్ అసోసియేషన్ అన్నెపు కుమార్, యుగేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పీడీ అశోక్, ఉపాధ్యాయలు శ్రీనివాస్ గుప్తా, శోభ, శ్రీహరి, శ్రీష్మ, ఫాతిమా మేరీ, రాణి, ప్రతిభ, వకుళ, ఉమారాణి, వెంకట్, అశోక్, వరలక్ష్మి, క్రాంతికుమార్, చైతన్య, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## దసరాకు మోడీ కానుక

**పాలకుర్తి వాణి, న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం నవరాత్రి ఉత్సవాల్లో మహిళలకు శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో రేషన్ కార్డు కలిగిన మహిళలకు కానుక ఇవ్వనుంది. దేశంలో కొత్తగా 25 లక్షల ఉచిత ఎల్పీజీ గ్యాస్ కలెక్షన్స్ ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటించారు. దీంతో మొత్తం కలెక్షన్ల సంఖ్య 10.60 కోట్లకు చేరుతుందన్నారు. ఇది మహిళామణులకు మహిళ శక్తికి దసరా పండుగ గొప్ప కానుకని పీఎం మోడీ అన్నారు.

## కుక్క దాడిలో చిన్నారికి గాయాలు



**పాలకుర్తి వాణి, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం దుబ్బతండాలో ఓ వీధి కుక్క ఆరేళ్ల చిన్నారిపై దాడికి పాల్పడింది. సికిందర్, యశోద దంపతుల కూతురు సాయి కీర్తన ఇంటి ముందు ఆడుకుంటుంది. సమయంలో అటుగా వెళ్తున్న కుక్క ఒక్కసారిగా చిన్నారి చెవును కొరికింది. చెవి ముక్క తెగి కింద పడింది. తీవ్రంగా రక్తస్రావం కావడంతో చిన్నారిని తొర్రూరు ప్రాథమిక వైద్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341